అంజిరెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పరామర్శ


అంజిరెడ్డి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

యాదగిరిగుట్ట, జనవరి 16 : మండలంలోని చిన్న కందుకూరు గ్రామానికి చెందిన గుంటుక అంజిరెడ్డి ఇటీవల మృతిచెందాడు. గురువారం అంజిరెడ్డి దశదిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి హాజరై అంజిరెడ్డి కుమారుడు వెంకటేశ్వర్‌రెడ్డితోపాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

కార్యకర్తలకు అండగా ఉంటా : గొంగిడి మహేందర్‌రెడ్డి

గొంగిడి మహేందర్‌రెడ్డికి ప్రసాదం అందజేస్తున్న వెంకటేశ్‌గౌడ్

ఆలేరు టౌన్, జనవరి 16 : ఆలేరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటామని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల శబరిమల అయ్యప్పను దర్శించుకొని వచ్చిన బీఆర్ఎస్ నాయకుడు, అయ్యప్ప ఆలయ కమిటీ చైర్మన్ మొరిగాడి వెంకటేశ్ యాదగిరిగుట్టలోని గొంగిడి నివాసంలో గురువారం ఆయనను కలిసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ శ్రేణులు కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రానున్నదని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పత్తి వెంకటేశ్, పాసికంటి శ్రీనివాస్, సిద్దులు, హరీశ్ గౌడ్, అజయ్‌కుమార్ ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల పరామర్శ

పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 16 : బీఆర్ఎస్వీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేశ్ తండ్రి సహదేవ్ గురువారం ఉదయం మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి సహదేవ్‌కు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా గుజ్జ గ్రామ మాజీ సర్పంచ్ మైల యాదవరెడ్డి తల్లి దశ దిన కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు నర్రి నరసింహ, నాయకులు కూసుకుంట్ల సత్తిరెడ్డి, శివరాత్రి విద్యాసాగర్, మన్నె ఇంద్రసేనారెడ్డి, కట్టెల భిక్షపతి, వీరమళ్ల జంగయ్య పాల్గొన్నారు.

పురుషోత్తం మృతికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల నివాళి

పురుషోత్తం మృతదేహానికి నివాళి అర్పిస్తున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి

మోత్కూరు, జనవరి 16 : మండలంలోని దత్తప్పగూడెం గ్రామానికి చెందిన గుంటి పురుషోత్తం గురువారం మృతిచెందారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి గ్రామంలో పురుషోత్తం మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలుగు శోభాసోమయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి వెంకటేశ్, నాయకులు ఎలుగు సత్తయ్య, దేవసరి రాములు, గుండు యాదయ్య, పనస రాములు, ఎలుగు అయిలయ్య, సోమయ్య, రవి, వెంకటనర్సు, అశోక్, సాయిలు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీకి ఎల్ ఈడీ లైట్లు అందజేత

ఎల్ఈడీ లైట్లు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీబీనగర్, జనవరి 16 : మండలంలోని రాయరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయానికి మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ సహకారంతో బీఆర్ఎస్ నాయకులు 15 ఎల్ఈడీ లైట్లను గురువారం కార్యాలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి సమయాల్లో గ్రామ శివారు నుంచి గ్రామంలోకి వచ్చే దారిలో చీకటిగా ఉండడంతో ఎల్ఈడీ లైట్లు అందజేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు గడ్డమీది సత్యనారాయణ, చినాల ఐలయ్య పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రథమ బహుమతి సాధించిన నేతాజీ యువజన మండలి క్రీడాకారులతో నిర్వాహకులు

ఆత్మకూరు(ఎం), జనవరి 16 : మండలంలోని సింగారంలో గ్రామ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలు గురువారం ముగిశాయి. ఈ పోటీల్లో ఆత్మకూరు(ఎం)లోని నేతాజీ యువజన మండలి ప్రథమ, సింగారం గ్రామ యూత్ క్లబ్ క్రీడాకారులు ద్వితీయ స్థానంలో నిలిచారు. విజేతలకు దాతలు నగదుతోపాటు షీల్డ్‌లు అందజేసి అభినందించారు.

మాదిగ హక్కుల దండోరా జిల్లా ఇన్‌చార్జిగా కర్ణ

మోత్కూరు, జనవరి 16 : మాదిగ హక్కుల దండోరా జిల్లా ఇన్‌చార్జిగా గుగ్గిళ్ల కర్ణ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన సంఘం కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కొంగర శంకర్ మాదిగ నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల హక్కుల కోసం, ఏబీసీడీ వర్గీకరణ కోసం హక్కుల దండోరా పోరాడుతుందన్నారు. అనంతరం మండల కమిటీని నియమించారు. అధ్యక్షుడిగా ఎర్రవెల్లి నగేశ్, ఉపాధ్యక్షుడిగా కేసగల్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా ఇటికాల నరేశ్‌ను నియమించారు. అనుబంధ సంఘాల కార్యవర్గాల నియామకం కూడా చేశారు. సమావేశంలో గడ్డం యాదగిరి, బోడ ముత్తయ్య, సాయి, సందీప్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నియమాక పత్రం అందుకుంటున్న కర్ణ

అర్హులకే రైతు భరోసా : కలెక్టర్ హనుమంతరావు

గుండాల మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులతో కలిసి సాగుకు యోగ్యం కాని భూముల జాబితాను పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

ఆత్మకూరు(ఎం)/ మోత్కూరు/ గుండాల, జనవరి 16 : రైతు భరోసా పథకం కింద ఏటా ఎకరానికి రూ.12వేల పంట పెట్టుబడి సాయం అర్హులైన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ కె.హనుమంతరావు అన్నారు. ఆత్మకూర్ (ఎం) మండలంలోని కప్రాయపల్లి, రాయిపల్లి గ్రామాల్లో, మోత్కూరు మండలంలోని ముశిపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని శివానగర్‌లో గురువారం పర్యటించి సాగుకు అనువైన భూముల వివరాల జాబితాను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గుండాల మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులతో కలిసి సాగుకు యోగ్యం కాని భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సాగు చేస్తున్న, సాగుకు అనువైన భూముల వివరాల జాబితాను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రేషన్ కార్డుల ఎంపికలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రైతు భరోసా అందించేందుకు చేపట్టిన సర్వేను త్వరగా పూర్తి చేయాలని, కమర్షియల్ భూములను, వ్యవసాయ భూముల్లో గృహాలు నిర్మించుకున్న వాటిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులకు సంబంధించిన సర్వేను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారులు రాజారాం, బి.యాదయ్య, తాసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, జలకుమారి, ఎంపీడీఓలు రాములునాయక్, బాలాజీ, శంకరయ్య, ఏఓలు అపర్ణ, కీర్తి, ఎంపీఓ ధనుంజయ్, ఆర్ఐలు, ఏఈఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమాజ సేవలో విద్యార్థులు భాగస్వాములు కావాలి

● ఎంజీయూ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మద్దిలేటి

మాట్లాడుతున్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మద్దిలేటి

భూదాన్ పోచంపల్లి, జనవరి 16 : సమాజ సేవ, అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు కావాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మద్దిలేటి పసుపుల అన్నారు. మండలంలోని ముక్తాపూర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు చేపడుతున్న ప్రత్యేక శీతాకాల శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు సేవాభావాన్ని అలవర్చుకోవాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరులుగా రాణించాలని, గ్రామాభివృద్ధికి విద్యార్థులు సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు కొంగరి కృష్ణ, దారెడ్డి మంజుల, మాజీ సర్పంచులు దారెడ్డి మల్లారెడ్డి, మునుకుంట్ల బాలచందర్ గౌడ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సాయి వర్ధన్, జ్యోతి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుబాబు, నాయకులు పాల్గొన్నారు.

పాలడుగు వాసి శివశంకర్‌కు ఓయూ డాక్టరేట్

మోత్కూరు, జనవరి 16 : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన బొడిగె శివశంకర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. యూనివర్సిటీ ప్రొఫెసర్ సత్యనారాయణ పర్యవేక్షణలో 'టైబల్ రిలీజియన్ ఇన్ ఇండియా – ఏ స్టడీ ఆఫ్ గోండ్స్ అండ్ కొండారెడ్డీస్ ఇన్ తెలంగాణ' అంశంపై పరిశోధన చేసి సమర్పించినందుకు డాక్టరేట్‌ను అందజేశారని పేర్కొన్నారు. తాను డాక్టరేట్ పొందడం కోసం కృషిచేసిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సర్వేను పారదర్శకంగా చేపట్టాలి : ఆర్డీఓ

ఆలేరు రూరల్ : టంగుటూరులో రైతు భరోసా సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీఓ కృష్ణారెడ్డి

ఆలేరు రూరల్, జనవరి 16 : రైతు భరోసా సర్వే ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని భువనగిరి ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని టంగుటూరు గ్రామంలో రైతు భరోసా సర్వే ప్రక్రియను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అర్హులైన రైతుల ఎంపిక గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఏఓ గోపాల్, తాసీల్దార్ అంజిరెడ్డి, స్థానిక వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

రైతు భరోసా అమలుపై క్షేత్రస్థాయి పరిశీలన

యాదగిరిగుట్ట : రైతు భరోసా అమలు తీరుపై జిల్లా, మండల వ్యవసాయాధికారులు గురువారం క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. సాగుకు యోగ్యత లేకుండా, రైతు భరోసా అమలుకు అనర్హత కలిగిన భూములను పరిశీలించారు. మండలంలోని సాదువెల్లిలో డీఏఓ గోపాల్ పర్యటించి రికార్డులను, భూముల జాబితాను పరిశీలించారు. పూర్తి నివేదికను సిద్ధం చేసి కలెక్టర్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ సుధారాణి, ఆర్ఐ విజయసింహారెడ్డి, ఏఈఓ ప్రణయ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట : సాదువెల్లిలో భూమిని పరిశీలిస్తున్న డీఏఓ గోపాల్

అడ్డగూడూరు : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులపై మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మండల ప్రత్యేకాధికారి కృష్ణ, తాసీల్దార్ శేషగిరిరావు గురువారం సర్వే చేపట్టారు. సర్వేలో సాగు చేయకుండా ప్లాట్లు, కంపెనీలు ఉన్న భూములను గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ పాండురంగాచారి, ఏఈఓ దయాకర్, ఆర్ఐ రాజేశ్, సర్వేయర్ శ్రీకుమార్, పంచాయతీ కార్యదర్శి అనిత పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో 326, 327, రామన్నపేటలో 239 సర్వే నెంబర్‌లో గల భూములను తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనధికార లే అవుట్లను గుర్తించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ ఎజాజ్ అలీఖాన్, ఆర్ఐ శోభ, విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అయోడిన్ సమతుల్యతపై అవగాహన

కక్కిరేణిలో అయోడిన్ సమతుల్యతపై అవగాహన కల్పిస్తున్న ఉదయ్

రామన్నపేట, జనవరి 16 : మండలంలోని కక్కిరేణి, ఎన్నారం, పల్లివాడ, మునిపంపుల గ్రామాల్లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ద గ్లోబల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో అయోడిన్, సమతుల్య ఆహారంపై గురువారం కళాజాత ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ చిరుమర్తి ఉదయ్ మాట్లాడుతూ అయోడిన్ ఉప్పు వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రవీణ్‌కుమార్, సామాజిక కార్యకర్త సైదులు పాల్గొన్నారు.

'గీత కార్మికుల ధర్నా విజయవంతం చేయాలి'

సమావేశంలో మాట్లాడుతున్న జయరాములు

ఆత్మకూరు(ఎం), జనవరి 16 : గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈ నెల 20న ధర్నాను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులందరికీ సేఫ్టీ మోకులు ఇవ్వాలని, బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా అందజేయాలని అన్నారు. ధర్నాకు గీత కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు బీసు చందర్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం మండలాధ్యక్షులు రంగ సత్యనారాయణ, మల్లేశ్, రాజు, నారాయణ, బాలరాజు, నాగరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

బొమ్మల బడి

రాజాపేట, జనవరి 16 : రాజాపేట జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల బొమ్మలతో విద్యార్థులను, ప్రజలను ఆకట్టుకుంటున్నది. ఈ పాఠశాలలో 366 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. స్కూల్ గేటు మొదలకొని తరగతి గదుల గోడల వరకు అన్ని చోట్లా విద్యార్థులకు ఉపయోగపడే బొమ్మలను అందంగా తీర్చిదిద్దారు. సైంటిస్ట్ ఐన్‌స్టీన్, సర్వేపల్లి రాధాకృష్ణ, అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద, యోగాసానాల బొమ్మలతోపాటు భారతదేశ, తెలంగాణ రాష్ట్ర చిత్రపటాలు, సైన్స్, విద్యార్థుల సక్సెస్ బొమ్మలు వేయించారు. ఆ బొమ్మలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని పెంపొందించి పాఠాలను గుర్తు పెట్టుకునేలా చేస్తాయని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

ఆర్థిక సాయం

ఆత్మకూరు(ఎం), జనవరి 16 : మండల కేంద్రానికి చెందిన యువకుడు కొండా శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొప్పుల హరిదీప్‌రెడ్డి అందజేసిన రూ.5వేల ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకులు శ్రీకాంత్ కుటుంబానికి అందజేసి సానుభూతి తెలిపారు. మాజీ ఎంపీటీసీ యాస కవిత, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఇంద్రారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోరె వెంకన్న, నాయకులు అరుణ, లింగయ్య పాల్గొన్నారు.

వంకమామిడిలో..

భూదాన్ పోచంపల్లి : మండలంలోని వంకమామిడి గ్రామానికి చెందిన గాలి కేతమ్మ అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. మాజీ సర్పంచ్ బొడిగె శంకరయ్య, నాయకులు శ్రీశైలం, జంగయ్య, యాదయ్య, యాదగిరి, వెంకటేశ్, స్వామి పాల్గొన్నారు.

గడువులోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

● అదనపు కలెక్టర్ వీరారెడ్డి

బీబీనగర్, జనవరి 16 : ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్దేశించిన గడువులోపు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని వెరిఫికేషన్ టీమ్‌తో గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు. అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు. రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, అదాయం వంటి వివరాలు తప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని ఆదేశించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ, రెవెన్యూ రికార్డుల్లో క్రోడీకరించిన వాటితోపాటు గ్రామాల మ్యాప్‌లను పరిశీలించాలన్నారు. యోగ్యం కాని భూముల జాబితాను పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షణ జరుపాలని సూచించారు. సమావేశంలో తాసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

సాగు యోగ్యమైన భూమికే పెట్టుబడి సాయం

● అదనపు కలెక్టర్ గంగాధర్

కంచనపల్లిలో అధికారులతో కలిసి భూములను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ గంగాధర్

వలిగొండ, జనవరి 16 : వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం ప్రభుత్వం అందజేస్తుందని అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. మండలంలోని కంచనపల్లి గ్రామ పరిధిలో వ్యవసాయ యోగ్యం కాని భూములను రెవెన్యూ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికీ రైతు భరోసా అందుతుందన్నారు. అందుకోసం వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి రెవెన్యూ అధికారులకు నివేదిక పంపించాలని సూచించారు. వెంచర్లకు, పరిశ్రమలకు, రోడ్ల నిర్మాణ భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జగన్నాథం, తాసీల్దార్ పి.శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ జితేందర్‌రెడ్డి, ఆర్ఐలు కరుణాకర్‌రెడ్డి, మనోహర్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సమగ్ర పారిశుధ్యంతో సంపూర్ణ ఆరోగ్యం

● జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి

తాజ్‌పూర్‌లో తడి, పొడి చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న జడ్పీ సీఈఓ శోభారాణి

భువనగిరి కలెక్టరేట్, జనవరి 16 : సమగ్ర పారిశుధ్యంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, గ్రామాల్లో అపరిశుభ్ర వాతావరణం లేకుండా చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ సీఈఓ ఎన్.శోభారాణి అన్నారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ అందజేసిన 700 తడి, పొడి చెత్త బుట్టలను డీఆర్‌డీఓ టి.నాగిరెడ్డితో కలిసి గురువారం గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు వీలుగా గ్రామంలో ప్రతి ఇంటికీ రెండేసి చెత్తబుట్టలు పంపిణీ చేయడం సంతోషకరమన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని చెప్పారు. దాతలు అందించే సహకారాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్.శ్రీనివాస్ రావు, మాజీ సర్పంచ్ మావురపు సురేశ్, మాజీ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేద మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసమే పెరటి కోళ్ల పంపిణీ

● జాతీయ మాంస పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ బస్వారెడ్డి

పెరటి కోళ్ల పెంపకానికి నీటి తొట్లు, దానా అందజేస్తున్న శాస్త్రవేత్తలు

వలిగొండ, జనవరి 16 : గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళల అభ్యున్నతి కోసమే జాతీయ మాంస పరిశోధన సంస్థ ఉచితంగా పెరటి కోళ్లను అందజేస్తుందని జాతీయ మాంస పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బస్వారెడ్డి అన్నారు. మండలంలోని అరూరు గ్రామంలో పెరటి కోళ్ల పెంపకంపై గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామీణ మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించడానికి పెరటి కోళ్ల పెంపకం దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎంపిక చేసిన 100 మంది ఎస్సీ మహిళలకు నాలుగు వారాల వయస్సు గల 20 కోళ్లతోపాటు, నీటి, దానా తొట్లను, 20 కిలోల దానా ప్యాకెట్లను ఉచితంగా అందజేశారు.

కార్యక్రమంలో శాస్త్రవేత్తలు గోపిరెడ్డి, శ్రీనివాస్, పశు వైద్యాధికారి డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

చేనేత కళాకారులకు పెహచాన్ కార్డులు అందజేత

చేనేత కళాకారులకు పెహచాన్ కార్డులు అందజేస్తున్న వీవర్ సర్వీస్ సెంటర్ అధికారులు

భూదాన్ పోచంపల్లి, జనవరి 16 : పట్టణంలోని పోచంపల్లి టై అండ్ డై సిల్క్ చీరెల ఉత్పత్తిదారుల సంఘం భవనంలో చేనేత కళాకారులకు హైదరాబాద్ వీవర్స్ సర్వీస్ సెంటర్ అధికారులు గురువారం పెహచాన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు పుల్లయ్య, బిశ్వంత్ మహలీ మాట్లాడుతూ చేనేత కళాకారులు పెహచాన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, గౌరవాధ్యక్షుడు కర్నాటి బాలరాజు, చీరెల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు రాపోలు శ్రీనివాస్, యారన్ అసోసియేషన్ అధ్యక్షుడు సురపల్లి రవి, చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు భారత భూషణ్, నాయకులు ఈపూరి ముత్యాలు, గంజి బాలరాజు, వనం దశరథ, సీత సుధాకర్ పాల్గొన్నారు.